## పదవ తరగతి పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి
**ఏ చిన్నపొరపాటు జరగకుండా చూసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: జిల్లాలో మార్చి 18 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను అదేశించారు. ఈమేరకు సోమవారం హరిహర కళాభవన్‌లో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, కస్టోడియన్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఛీఫ్ సూపరిండెంట్లు, ఫ్లైయింగ్ స్కాడ్, డిపార్ట్‌మెంటల్ అధికారులు పరీక్షల నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రోహిణి, 361మంది ఛీఫ్ సూపరిండెంట్‌లు, అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి 132 దరఖాస్తులు..** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.కదిరవన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమలో వివిధ ప్రాంతాలకు చెందిన 132మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆర్డీవోలు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో నెల వంక
**ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం**



వివరాలు మైన్‌లో..



హైదరాబాద్ వార్త

## టికెట్ ధర కంటే..



# స్నాక్స్‌కే ఎక్కువ

**నగరలోని మల్టీప్లెక్స్‌లలో అడ్డగోలు దోపిడీ**

**తినుబండారులకు ఇష్టానుసారంగా రేట్లు**

**ఏది కొనాలన్నా 100నుంచి 300 చెల్లించాల్సిదే**

**ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న యజమానులు**

**చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతలశాఖ**




హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త: నగరానికి చెందిన కృష్ణయ్య తనతోపాటు మరో ఇద్దరు కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట్‌లోని ఓ మల్టీప్లెక్స్ థియేటర్‌కు సినిమా చూడానికి వెళ్లారు. విరామసమయంలో కుటుంబ సభ్యులకోసం స్నాక్స్ తీసుకుందామని క్యాంటీన్‌కు వెళ్లగా ఒక్క పాప్‌కార్న్‌కు 260, ఒక్కో కూల్‌డ్రింక్‌కు 250, రెండు సమోసాలకు 100 చొప్పున ఇలా ముగ్గురికి తీసుకోగా సుమారు వెయ్యిదాటింది. దీంతో అసహనం చెందిన రమేష్ సినిమా టికెట్ 200 పెట్టి కొంటే ముగ్గురికి కలిపి 600 అయితే.. కేవలం కూల్‌డ్రింక్స్, స్నాక్స్‌కే 1100లు చెల్లించాల్సి వచ్చిందని వాపోయారు. అలాగే పంజాగుట్టలో పేరుమోసిన మల్టీప్లెక్స్ థియేటర్. రూ.30 విక్రయించాల్సిన 90గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్రయించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100కు విక్రయిస్తున్నారు. బేకరీ ల్లో రూ.10 లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా100 కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగర వ్యాప్తంగా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తినుబండారాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. టికెట్ ధర 200ఉంటే స్నాక్స్ ఒక్కోదానికి 250-300 వరకు అమ్ముతున్నారు. దీంతో ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్షకుల్లో నిరాశ తప్పడం లేదు. మూడేళ్ల క్రితం ప్రభుత్వం థియేటర్లు, మల్టీప్లెక్స్‌ల్లో కూల్‌డ్రింక్, పాప్‌కార్న్ సమోసా, ఐస్‌క్రీం, నీళ్లబాటిల్ వంటి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్నిరోజులపాటు థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో కొన్ని రోజులపాటు మార్పు వచ్చింది. కానీ ఇప్పుడు ఆ నిబంధనలను మల్టీప్లెక్స్ నిర్వాహ కులు పట్టించుకోవడం లేదు. సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో, స్నేహితులతో గానీ,కుటుంబ సభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తిను బండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనం దాన్ని ఆవిరిచేస్తున్నాయి. పట్టించునే వారు లేకపోడం తో థియేటర్, మల్టీప్లెక్స్‌ల యజమానులు ఇష్టారాజ్యం గా తిను బండా రాలను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబండా రాలకు ధరల ను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో సుమారు 120కిపైగా థియేటర్లు మల్టీప్లెక్స్ లు ఉన్నాయి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకులకు విరామ సమయంలో తినుబండారాల ధరలు చూస్తే ముచ్చెమటలు పడు తున్నాయి. విరామ సయంలో కుటుంబసభ్యులకు ఏదైనా తినిపిద్దామను కుంటే ఒకటికి పదిసార్లు ఆలో చించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశా న్నంటుతున్నాయి.

అంతా మా ఇష్టం.. ఏదైనా వస్తువు కానీ తినుబండారాలు కానీ తయారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. ఆవస్తువు నాణ్యత, ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియేటర్లలో నిర్ణయించే తీరు మాత్రం ఎవరికీ అంతుబట్టడం లేదు. ఉదాహరణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమోసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుంటారు. ఈ సమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సమంజసం అని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

## ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన టస్కర్
# ప్రైవేట్ ఉద్యోగి మృతి దుర్మరణం
### మరో యువకుడికి తీవ్ర గాయాలు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో నగరంలోని మోతీనగర్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందగా, మరోయువకుడు తీవ్ర గాయాల పాలైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... బోరబండ పరిధిలోని మోతీనగర్‌కు చెందిన అనిల్ కుమార్ (27) ప్రైవేట్ ఉద్యోగి.కాగా అనిల్ కుమార్ తన నలుగురు స్నేహులతో కలిసి శనివారం అర్ధరాత్రి కారులో మోతీనగర్ నుంచి బయలు దేరి గోవా వెళుతున్నారు.హిమాయత్‌సాగర్ ఎక్స్‌టి 17 వద్ద ఆగి ఉన్న కారును అతి వేగంగా వచ్చిన టస్కర్ ఢీ కొట్టింది.ఈ సంఘటనలో మోతీనగర్‌కు చెందిన అనిల్ కుమార్ అనే ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందగా,గాయాల పాలైన సునీల్ కుమార్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన అనిల్ కుమార్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు. ప్రమాదానికి కారుకుడైన టస్కర్ డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నట్లు సమాచారం.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రంజాన్ మాసంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు



పాతబస్తీలోని కందికల్‌గేట్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముష్రఫ్ అలీ షారూఖీ

చార్మినార్, మార్చి 11 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండ తగు చర్యలు తసుకోవాలని టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముసారఫ్ అలీ ఫారూఖీ అన్నారు. టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముష్రఫ్ అలీ ఫారూఖీ సోమవారం విద్యుత్ శాఖకు చెందిన అధికారులతో కలిసి హైదరాబాద్ పాతబస్తీ ఫలక్‌నుమా సబ్ డివిజన్ పరిధిలోని కందికల్‌గేట్ విద్యుత్ సబ్ స్టేషన్,ఫలక్‌నుమా విద్యుత్ సబ్‌స్టేషన్లను పరిశీలించారు.రంజాన్ నెలలో విద్యుత్ సరఫరా విషయమై ఎస్ఇ అబ్దుల్ రెహ్మాన్, చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్‌తో పాటు పలువురు విద్యుత్ శాఖకు చెందిన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా సిఎండి ముష్రఫ్ అలీ ఫారూఖీ మాట్లాడుతూ కందికల్‌గేట్ సబ్ స్టేషన్‌లో ఎనిమిది ఎంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ గురువారం నుంచి పని చేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డైరెక్టర్ నర్సింహులు,సిజిఎం కె.ఎన్.స్వామి,ఎస్ స్క్వాడ్ కామేష్,సౌత్ జోన్ ఎస్ఇ అబ్దుల్ రెహ్మాన్,చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్,ఫలక్‌నుమా సిబిడి ఎడిఈ మధుసూధన్‌రెడ్డితో పాటు పలువురు టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ అధికారులు పాల్గొన్నారు.

## బాలిక మిస్సింగ్ కేసులో వీడిన మిస్టరీ
### ఉపాధ్యాయునితో 13ఏళ్ళ విద్యార్థిని ప్రేమాయణం

యూసుఫ్‌గూడ, మార్చి 11, ప్రభాతవార్త : మూడు రోజుల క్రిందట మిస్సింగ్ అయిన మైనర్ బాలిక కేసులో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. మోతీనగర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో బాలిక(13) అదే పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయునితో కలిసి ఇంటినుంచి వెళ్ళిపోయింది. ఇద్దరు కావాలనే ప్లాన్ ప్రకారం వెళ్ళినట్లు తెలుస్తుంది. టీచర్, బాలికపై ప్రేమ పేరుతో లైంగిక దాడికి పాల్పడ్డట్టుగా బోరబండ పోలీసులు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే మోతీనగర్ ప్రాంతంలోని ఓ పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక(13) మార్చి 8వ తేది నుంచి కనబడటం లేదని ఆమె తల్లిదండ్రులు బోరబండ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు ఫైల్ చేశారు. ఈమేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మిగతా సిటీ 3వ పేజీలో



మోదీకి మద్దతు తెలుపుతున్న బీజేపీ నేతలు

## భారతదేశ ప్రజలంతా మోడీ కుటుంబ సభ్యులే
**బీజేపీ నేత గౌతంరావు**

హైదరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త: భారతదేశంలో ఉన్న భారతీయులంతా మోదీ కుటుంబసభ్యులేనని బీజేపీ నేత గౌతంరావు అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్‌లో నేనూ మోదీ కుటుంబ సభ్యుడినే అంటూ మోదీకి మద్దతుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరై గౌతంరావు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మనమంతా మోదీ కుటుంబసభ్యులమేనని, కానీ కొన్ని పార్టీలు దేశప్రతిష్టను, నరేంద్రమోదీ గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కృష్ణగౌడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

**గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్లలో**
## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



కుత్బుల్లాపూర్, మార్చి 11 ప్రభాతవార్త: గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల ప్రజావాణిలలో సమస్యలపై ప్రజలు వెల్లువెత్తారు. గాజులురామారం సర్కిల్26లో సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వకహించిన ప్రజావాణి సమావేశంలో ప్రజలనుండి వివిధ సమస్యలపై నాలుగు ఫిర్యాదులు అందగా అందులో ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకటి, పన్నుల విభాగం నుండి రెండు ఫిర్యాదులు, పట్టణ ప్రణాళికా విభాగం నుండి ఒక ఫిర్యాదు నమోదు అయినట్లు ఉపకమిషనర్ మల్లారెడ్డి వివరించారు. ఇక కుత్బుల్లాపూర్ సర్కిల్-25 నుండి నాలుగు ఫిర్యాదులు నమోదు కాగా ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకటి, పట్టణ ప్రణాళికా విభాగం నుండి రెండు ఫిర్యాదులు, పన్నుల విభాగం నుండి ఒకఫిర్యాదు అయినట్లు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా తెలిపారు.

## జిహెచ్‌ఎంసిలో ఘనంగా మహిళా దినోత్సవం



పారిశుద్ధ్య కార్మికులతో మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ రోనాల్డ్‌రోస్

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిహెచ్‌ఎంసి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్‌లు నళిని పద్మావతి, గీతా మాధురి, ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా తదితరులు పాల్గొనానరు. ఈసందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు సాటి మహిళల సపోర్టు చేసినప్పుడు అభ్యున్నతి సాకారమవుతుందన్నారు. పిల్లల పోషణ సరిగా లేనప్పుడు తల్లిని అంటారు తప్పా తండ్రిని అనరన్నారు. అన్నిరంగాల్లో మహిళలు మగవారికంటే ముందంజలో ఉన్నారని తెలిపారు. సావిత్రీబాయి పూలే, ఫాతిమా, ఇందిరాగాంధీ వంటి మహిళలను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కమిషనర్ నళినిపద్మావతి మాట్లాడుతూ మహిళలకు మగవారితో సమానంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈసందర్భంగా మహిళా ఉద్యోగులకు, కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి 15మంది శానిటేషన్ కార్మికులకు సన్మానం చేశారు.అనంతరం వారితో భోజనం చేశారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్, అడిషినల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగురవేద్దాం
**రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్**



కోకాపేట్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్

నార్సింగి, మార్చి 11 ప్రభాతవార్త : ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాషాయం జెండాను ఎగురవేద్దామని రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండలం కోకాపేట్‌లో "రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా" సమావేశంను జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ నాయత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆనంద్‌గౌడ్, చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశమంతా మూడోసారి ప్రధాని నరేంద్రమోడీకే జై అంటున్నారని, ఈ దఫా 370.సీట్లు సాధించేందుకు కేంద్ర నాయకత్వం కసిగా పని చేస్తుందన్నారు. ఆ లక్ష్యంను చేరుకోవడంలో మనమంతా భాగస్వాములం అవుదామని, తెలంగాణలో 10.సీట్లు గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. రేయింబవళ్లు దేశం, ధర్మం కోసం పరితపిస్తున్న మునీంద్రుడు మన నరేంద్రుడని కొనియాడారు. పదేళ్ల పాలనలో ఒక్క స్కాం కూడా చేయలేదని, ఒక్క అవినీతి మచ్చ లేదన్నారు. మన శత్రుదేశాలన్నీ ఇప్పుడు మనదేశంను, మన ప్రధాని నరేంద్ర మోడీని చూస్తే వణికిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు అంజన్ కుమార్, రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు కృషి చేయాలి
**మంత్రి దామోదర రాజనర్సింహ్మా**

సికింద్రాబాద్, మార్చి 11 ప్రభాతవార్తః మిడ్వైఫరీ శిక్షణ తీసుకున్న సిబ్బంది ప్రసూతి మరణాలను, నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు కృషి చేస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. సికింద్రాబాద్‌లోని న్యూబోయిగూడలో హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రూ. కోటీ 50లక్షలతో అధునికరించిన భవనంలో నేషనల్ మిడ్వైఫరీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రంలో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మిడ్వైఫరీ ఎడ్యుకేటర్స్‌కి కూడా ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ సవాళ్ళను సిజేరియన్ ప్రసవాల నివారణకు మిడ్వైఫరీ శిక్షణ తీసుకున్న సిబ్బంది కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తల్లికి ప్రసవ అనుభవం ఇవ్వడంలో మిడ్వైఫరీ శిక్షణ పొందిన సిబ్బంది పాత్ర ఎంతో ఉందన్నారు. దేశంలోనే ఈ ట్రైనింగ్‌లో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగంగా నిలిచిందన్నారు. ఈ కార్యాక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్‌వి కర్నన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఆండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రబీంద్ర నాయక్, డైరెక్టరేట్ ఆప్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, మాతా ఆరోగ్య, పోషణ విభాగం జాయింట్ డైరెక్టర్ డా. పద్మజ, విద్యావతి, విద్యుల్లత, జెలాలెం టఫెస్సా, ఎవిట తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ మిడ్వైఫరీ ట్రైనింగ్ ఇన్సిట్యూట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ్మా

## కేంద్రంలో బిజెపి 3వ సారి అధికారంలోకి వస్తుంది
**మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్**



కంటోన్మెంట్ నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించిన బిజెపి నేతలు ఈటెల రాజేందర్,శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 11 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అత్యంత స్థానాలు కైవసం చేసుకొని 3వ సారి బిజెపి అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి తెలిపారు. సోమవారం కంటోన్మెంట్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం ప్రధాని మోడీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఉన్నతిని అకాంక్షించే నిస్వార్థ సేవకుడు మోడీ అన్నారు. దేశంలో సంకీర్ణ రాజకీయాలకు స్థానం లేదన్నారు. ఈ బైక్ ర్యాలీ బోయిన్‌పల్లి, ఇంపిరియల్ గార్డెన్,కార్ఖాన, తిరుమలగిరి, లాల్‌బజార్, బొల్లారం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బిజెపి నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బానుక మల్లికార్జున్, పిట్ల నాగేశ్ ముదిరాజ్, కుమార్, రాజ్ మల్లేశ్, సామల సత్తిరెడ్డి, నాగినేని సరిత, వీరవర్ధన్, శంకర్, నర్సింగ్‌రావ్, అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న ఆటోరిక్షాలపై చర్యలు తీసుకోవాలి
**హైదరాబాద్ సిటీ ఆటోరిక్షా పర్మిట్ హోల్డర్స్ అసోసియేషన్**

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర పరిధిలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న ఆటోరిక్షాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అదే సమయంలోనగర పర్మిట్ కలిగిన ఆటోరిక్షాల యజమానుల హక్కులను కాపాడాలని హైదరాబాద్ సిటీ ఆటోరిక్షా పర్మిట్ హోల్డర్స్ అసోసియేషన్ (తెలంగాణ ఆటో యూనియన్ ఫెడరేషన్ )డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ కన్వీనర్ శివానందం, కోకన్వీనర్ మహ్మద్ ఇబ్రహీం అహ్మద్‌లు మాట్లాడారు. 2002లో నగరంలో కాలుష్యం, రద్దీ తదితర కారణాలను చూపి నగరంలో నడుస్తున్న ఆటోలపై అప్పటి ప్రభుత్వం నియంత్ర విధించిందన్నారు. ఆతర్వాత 10 ఏళ్లకు ఉపాధి కల్పన పేరుతో 23వేల ఆటోలకు కొత్తగా రిజిస్ట్రేషన్‌కు అనుమతిచ్చిందన్నారు. ఈలెక్కన హైదరాబాద్‌లో 1.30లక్షల ఆటోలు ఉండాలని కానీ ప్రస్తుతం ఆసంఖ్య దాదాపు 3లక్షలకు చేరిందన్నారు. కారణం ప్రైవేట్ ఫైనాన్షియర్లు అత్యాశకు అమాయక ఆటోడ్రైవరన్లను బలిచేస్తున్నారన్నారు. తెలంగాణలో అన్నిజిల్లాల నుంచి ఆటో రిక్షాలను కొనుగోలు చేసి నగరంలో అద్దెకు ఇస్తున్నారన్నారు. నిబంధల ప్రకారం జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన ఆటోరిక్షాలు తమ నివాసం నుంచి 60 కిలోమీటర్ల పరిధిలో జిహెచ్ ఎంసి పరిధిలోకి రాకుండా ఉండాలన్నారు. కానీ ఈనిబంధనలు అతిక్రమించి విచ్చలవిడిగా సంచరిస్తున్నా యన్నారు. దీనిపై ఇప్పటికే ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్‌కు, అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటు హైదరాబాద్ పరిధిలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశామన్నారు. కావున అధికారులు తమ వినతిని పరిగణలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా హైదరాబబాద్ లోని పలు ఆటోస్టాండ్స్‌లో సిటీ పర్మిట్ అనే స్టిక్కర్లను ఆటోలకు అతికించారు.



## హోటల్ యజమానిరాలిపై టిఆర్ఎస్ నేత దాడి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 11, ప్రభాతవార్త: కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ సమీపంలో హోటల్ నిర్వహిస్తున్న ఓ మహిళపై బిఆర్ఎస్ నేత దౌర్జన్యానికి దిగి తనకు టిఫిన్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమెపై పరోక్షంగా దాడికి పాల్పడ్డాడు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ కోసం వచ్చిన కానిస్టేబుల్‌పై సదరు నేత మరో మారు పిడుగుద్దులతో దాడి చేసిన సంఘటన చర్చానీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన రాజుయాదవ్ ఆదివారం రాత్రి తీవ్రంగా మద్యం సేవించి భాగ్యనగర్ కాలనీ సమీపంలోని సిరి టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న మహిళ దగ్గరకు వచ్చి తనకు టిఫిన్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తాను ఆల్విన్‌కాలనీ కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అనుచరుడనని డిమాండ్ చేయగా ఆమె నిరాకరించింది. దీంతో ఆమెపై పరోక్షంగా హెల్మెట్, వాటర్ బాటిల్‌తో దాడి చేశారు. దీంతో బాధితురాలు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ కోసం స్థానిక పోలీస్ కానిస్టేబుల్ శశికాంత్ సంఘటన స్థలానికి వచ్చి రాజు యాదవ్‌ను ప్రశ్నించగా మద్యం మత్తులో ఉన్న అతను మరోమారు కానిస్టేబుల్ శశికాంత్‌పై పిడుగుద్దాడు. బాధితురాలు కానిస్టే బుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖైరతాబాద్‌లో 'ఎంటమాలజీ' ఉందా?

ఖైరతాబాద్, మార్చి 11 ప్రభాతవార్త: ఖైరతాబాద్ బల్దియా ఆధీనంలో పనిచేసే 'ఎంటమాలజీ' విభాగం ఇటీవల కాలంగా ఉందా? ఉంటే సరిగ్గా పనిచేస్తుందా.. అంటూ స్థానికంగా జనం విచారం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ దోమల సమస్య ఉందని చెప్పగానే ఆ విభాగం వారు వస్తుండే వారని, ఇటీవల, నెల, రెండు నెలల నుంచి సక్రమంగా రావడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాలలో వారు ప్రతి బస్తీల, కాలనీలలో విధులు నిర్వహించి బ్లీచింగ్ పౌడర్, స్ప్రే లాంటి రసాయనాలు ఉదయం చూడాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా సాయం కాలం ఫాగింగ్ (దోమల మందు) అవసరమైన చోట్ల పిచ్‌కారీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే కొంతవరకే పరిమితమై మిగతా బస్తీలు, కాలనీలు వదిలేయడంతో దోమలు విజృంభిస్తున్నాయంటున్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ నవితారెడ్డి

దుండిగల్, మార్చి 11 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 10వ వార్డులోని టెక్‌మహీంద్రా సమీపంలో రూ,23లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులు సోమవారం స్థానిక కౌన్సిలర్ బొంగునూరి నవితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, శంకర్‌నాయక్, మహేందర్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, భరత్‌కుమార్, మాజీ ఉపసర్పంచి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ



మల్లాపూర్ డివిజన్ లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పొరేటర్ పన్నాల

నాచారం, మార్చి 11 ప్రభాతవార్త : నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు షాదిముభారక్, కళ్యాణ లక్ష్మి వరంలా మారిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి లబ్దిదారులకు షాదిముభారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జ్ఞాన సంపద కోసం సమయాన్ని ఉపయోగించుకోవాలి

డాక్టర్.జయప్రకాష్ నారాయణ



డాక్టర్.జయప్రకాష్ నారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

మెహిదీపట్నం, మార్చి 11, ప్రభాతవార్త : విద్యార్థులు జ్ఞాన సంపద కోసం సమయాన్ని ఉపయోగించుకోవాలి కానీ వృధా చేయకూడదని డాక్టర్.జయప్రకాష్ నారాయణ విద్యార్థులకు సూచించారు. నేటితరం విద్యార్థులు విద్యతో పాటు విలువలతో కూడిన నైతిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. సోమవారం మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎండోమెంట్ లెక్చర్‌లో డాక్టర్.జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవలం సర్టిఫికెట్ల కోసం, డిగ్రీ పట్టా కోసం విద్యను అభ్యసించకూడదనీ, జీవితానికి, సమాజానికి కూడా మనం చదివిన, నేర్చుకున్న విద్య ఉపయోగపడాలన్నారు. సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. మహిళల అభ్యున్నతి కోసం సెయింట్ ఆన్స్ కళాశాల చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థినీలు అడిగిన పలు సందేహాలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అల్లం విజయరాణి, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్.అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ విద్యావిధానాన్ని పెంచుకోవాలి

అన్వర్ ఉల్ ఉలూమ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిబి.హస్ర



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ బిబి.హస్ర తదితరులు

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: విద్యార్థులు శాస్త్రీయ విద్యావిధానాన్ని పెంచుకోవాలని అన్వర్ ఉల్ ఉలూమ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిబి.హస్ర అన్నారు. సోమవారం 'న్యానో టెక్నాలజీ ఉపయోగం'పై అవగాహన కార్యక్రమం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వృక్షశాస్త్ర అధ్యక్షులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగాహాజరైన ప్రొఫెసర్ డాక్టర్ బిబి.హస్ర మాట్లాడుతూ వృక్షశాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్న విదాజన్యనజర్థులు న్యానో టెక్నాలజీపై అవగాహన కూడా కలిగి ఉండాలని అన్నారు.

## శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మార్చి 11 ప్రభాతవార్తః సికింద్రా బాద్ పరిధిలో తాగునీటి సమస్య, సివరేజి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలిగామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్ మండి మున్సిపల్ డివిజన్ పరిధిలో రూ. 47లక్షల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులను పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. జోషీ కాంపౌండ్‌లో రూ. 35లక్షలతో సివరేజీ పైప్‌లైన్, రూ. 12లక్షలతో సీతాఫల్‌మండి రిజర్వాయర్ మరమ్మతు పనులను ఈ సందర్భంగా ప్రారంభించారు. కార్యాక్రమంలో మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు నాటి పరిస్థితులతో పోల్చితే తాగునీటి సరఫరా గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. సీతాఫల్‌మండి రిజర్వాయర్‌ను పునర్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యాక్రమంలో జలమండలి డీజీఎం వై. కృష్ణ, కార్పొరేటర్ సామలహేమ, మేనేజర్ అన్విత్ కుమార్, ఏఈ కౌశిక్, నేతలు రామేశ్వర్‌గౌడ్, కరాటేరాజు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన బాయి చారా యాత్ర



యాత్రలో పాల్గొన్న రక్షణ సేన ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: హైదరాబాద్ సమసమాజ నిర్మాణం, జరగాలని, మతసామరస్యానికి పెద్దపీట వేయాలని డిమాండ్ చేస్తూ ఆల్‌ఇండియా రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన బాయ్ చారా యాత్ర ఉత్సాంగా సాగింది. నగర శివారులోని లల్బీనగర్ చౌరస్తానుంచి సాగిన ఈయాత్ర సైఫాబాద్‌లోని పార్టీ కార్యాలయం వరకు విజయవంతంగా కొనసాగింది. హిందూ ముస్లిం, క్రిస్టియన్లు అందరూ బాయి బాయి అంటూ నినాదాలు చేశారు. సర్వమత సారం ఒక్కటేనని ముందుకు సాగారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా నేషనల్ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ షాహేద్‌ఖాన్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రల్లో చైతన్యం తెచ్చేందుకు దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలు మతం పేరుతో ఓట్లుదండుకుంటున్నాయని ఆరోపించారు. అధ్యక్షులు జి.రామకృష్ణ మాట్లాడుతూ హిందూ ,ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలవారందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు.

## దేశంలో ప్రతి కుటుంబ సభ్యుడు మోడీ బంధువే



వెంగళరావు నగర్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ప్లే కార్డులతో మద్దతు తెలుపుతున్న నియోజక వర్గం బీజేపి నాయకులు

యూసుఫ్ గూడ, మార్చి 11, ప్రభాత వార్త : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టే ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి చేరుతుందని వెంగళరావు నగర్ డివిజన్ బీజేపి అధ్యక్షులు నందికాశీ విజయ్ కుమార్ అన్నారు.సోమవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు కందికాశీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణ్‌నగర్ చౌరస్తాలో, ఎస్ఆర్‌నగర్ చౌరస్తాలో, మధురానగర్ చౌరస్తాలో నేను మోదీ కుటుంబ సభ్యుడిని... అనీ నినాదాలతో మోదీజీకి మద్దతుగా డివిజన్ నాయకులతో కలిసి ప్లేకార్డులతో నినాధాలు చేశారు. దేశంలోని ప్రతి పౌరుడు మోదీ కుటుంబ సభ్యుడేననీ నొక్కి వక్కానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణ, కిలారి మనోహర్, అనూహరెడ్డి, కాలేరు రవీందర్, మందగుల మరళి, వేణు గోపాల్ యాదవ్, అల్లం సంగీత, నాగలక్ష్మీ, మురళీ కృష్ణ, చక్రపాణి, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే ముఖ్యమంత్రి ఆశయం

మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి



పాలాభిషేకం చేస్తున్న యుగంధర్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 11, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కార్మికుల శ్రేయస్సే ముఖ్యమంత్రి ఆశయం అని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసి కార్మికులకు 21శాతం పీఆర్సీని, 4శాతం డీఏను ప్రకటించడంతో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సోమవారం కూకట్‌పల్లి ఆర్టీసి డిపో వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బండి రమేష్, సత్యంశ్రీరంగం, నాగిరెడ్డి, వేణు, ఆర్టీసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యానికి సిఎం.ఆర్.ఎఫ్.ను సద్వినియోగం చేసుకోవాలి : పెద్దాల



కంటోన్మెంట్ 5వ వార్డులో సిఎం.ఆర్.ఎఫ్.చెక్కును అందజేస్తున్నపెద్దాల నర్సింహా తదితరులు

కంటోన్మెంట్, మార్చి 11 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీకి చెందిన జి.కళ్యాణికి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల రూపాయల చెక్కును తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్దాల నర్సింహా చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలకిట్టు, గిరి, నవీన్, సురేందర్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 11 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సిఐ మధు కథనం ప్రకారం.. రిజ్వాన్ కాలనీకి చెందిన మహ్మద్ నజీర్‌కు పదకొండు సంవత్సరాలు క్రితం రహీం బేగంతో వివాహం జరిగింది.వారికి నలుగురు పిల్లలు కలరు.గత కొంత కాలం నుంచి మహ్మద్ నజీర్ తాగుడుకు బానిసై భార్యకు దూరంగా తల్లిదండ్రులు వద్దనే ఉంటున్నాడు.ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక మహ్మద్ నజీర్ సోమవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యవైపు మహిళలు దృష్టి సారించినప్పుడే సమాజంలో పురోగతి సాధ్యం

చిక్కడపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: విద్యవైపు మహిళలు దృష్టిసారించినప్పుడే సమాజంలో సొంతంగా నిలబడే అవకాశం ఉంటుందని నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ అన్నారు. మహిళలకు హక్కులు కావాలి,మహిళలకు గౌరవం కావాలని మహిళలు చేసిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవరత్న మహిళా పురస్కారాల ప్రదానోత్సవం' కార్యక్రమం పారిశ్రామికవేత్త డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. మహిళలు చదువువైపు దృష్టిసారిస్తే అన్నిరంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు.

## ఈశ్వరమ్మబాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



స్థానికుల నుండి వినతి పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త: కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని ఈశ్వరమ్మబాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై చర్యలు చేపడతామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. బస్తీలో పురాతన పైప్‌లైన్‌ల వల్ల మంచినీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, డ్రైనేజి నీరు కూడా తరచుగా రోడ్డుమీద మురుగునీరు పొంగు తోందని స్థానికులు తెలిపారు. నూతన పైప్ లైన్‌లను వేసి, రోడ్డును కూడా ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. బస్తీ పక్కనే ఉన్న శ్మశానవాటిక నుండి తరచుగా పాములు బయటకు వస్తున్నాయని, స్ట్రీట్ లైట్‌ను ఏర్పాటుచేయాలని, పురాతన విద్యుత్ పోల్స్ తొలగించి, నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వల్లాల శ్యాం యాదవ్, సాయికృష్ణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నేతలు పానుగంటి ప్రభాకర్, సంతోష్, లడ్డు, అధికారులు సన్నీ, కార్తీక్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చేసిన సంక్షేమం అభివృద్ధిని చూసి బిజేపీని గెలిపించండి



అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న మల్కాజిగిరి బిజేపీ అభ్యర్థి ఇటల రాజేందర్ ఇతర బిజేపీ నాయకులు

నాచారం, మార్చి 11 ప్రభాతవార్త: ప్రధాని మోది చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి బిజేపీని గెలిపించాలని మల్కాజిగిరి బిజేపి అభ్యర్థి ఇటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం నాచారం డివిజన్ పరిధిలో బీజేపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఇటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. నాచారంలో అమ్మవారి దేవాలయంలో ఇటల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కోసం మొదటి మెట్టుగా మల్కాజిగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించి మోదికి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంపాల పద్మారెడ్డి, రవి నాయక్, కన్వీనర్ ఆర్.కె.శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికారి ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, రాంప్రదీప్, గోరిగె కృష్ణ, గడ్డం సాయి, సంపత్, వినోద్, రమేష్ యాదవ్, అనుముల మహేష్, మల్క ప్రకాష్, శ్రీకాంత్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలిక మిస్సింగ్ కేసులో వీడిన మిస్టరీ

మొదటి పేజీ తరువాయి..

చివరకు మిస్సింగ్ కేసు మిస్టరీని చేధించారు. సదరు ఉపాధ్యాయుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.ఆ బాలికను తల్లిదండ్రులకు అప్పజెప్పగా సోమవారం బాలిక తల్లిదండ్రులు వారికి మద్దతుగా ఎమ్ఆర్‌పిఎస్ ఏపి రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ పాఠశాల వద్ద ధర్నాకు దిగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తరగతి చదువుతున్న బాలికను ఉపాధ్యాయుడు భయభ్రాంతులకు గురిచేసి అపహరించి అత్యాచారం చేసినట్లు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని సదరు నిందుతుడిపై అట్రాసిటీ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజావాణి: డిసి శ్రీనివాస్ రెడ్డి



వినతి పత్రం తీసుకుంటున్న డిసి

అల్వాల్, మార్చి 11 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజావాణిని నిర్వహిస్తున్నామని డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పౌరులు వివిధ సమస్యలుపై అందించిన వినతి పత్రాలను డిసి స్వీకరించారు. రామేశ్వర్ కాలనీ పార్కు పక్కన ఉన్న రోడ్డును ఆక్రమించి నిర్మించిన గోడను తొలగించాలని స్థానికులు డిసిని కోరారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, వీది దీపాలు, పారిశుద్యం తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ప్రజలు విజ్ఞాపన పత్రాలు అందించారు. ప్రజావాణిలో వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని డిసి స్పష్టం చేశారు.

## షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 11, ప్రభాతవార్త : కూకట్‌పల్లి మండలానికి సంబంధించిన 266 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు కూకట్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డ పెళ్లికి దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టనటువంటి పథకాన్ని మానవతా దృక్పథంతో గత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారని, ఇప్పటికే నియోజకవర్గంలో 18వేల మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశామన్నారు. ఈ విధంగా చెక్కులు అందించే సమయంలో వారికి భోజన సదుపాయం కల్పించి ప్రతి ఆడబిడ్డని గౌరవించి చెక్కులు ఇచ్చి పంపించేవారమని కానీ నేడు ప్రభుత్వ సూచన మేరకు ఎమ్మార్వో కార్యాలయం నందు నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. మంచి పని చేసినప్పుడు ఎవరినైనా అభినందించాల్సిన అవసరం ఉంటుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 1లక్ష 116తో సహా తులం బంగారం కూడా అందిస్తే సంతోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబియాగౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, ఎమ్మార్వో స్వామి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబురావు పాల్గొన్నారు.

## కమర్షియల్ టాక్స్ అధికారుల వేధింపులు సరికాదు

తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్

హైదరాబాద్, మార్చి 11,ప్రభాతవార్త: రాష్ట్రంలోని బార్‌అండ్ రెస్టారెంట్లు, వైన్‌షాపులపై కమర్షియల్ టాక్స్ అధికారుల వేదింపులు ఆపాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం నాంపల్లిలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన తెలిపింది. ఈసందర్భంగా దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి బార్‌అండ్ రెస్టారెంట్లకు సరఫరా చేసే స్టాక్ లారీలను పట్టుకుని సీజ్‌చేసి స్టేషన్‌లో పెట్టి టాక్స్‌కట్టాలని, వేబిల్లులు కావాలని యజమానులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. తాము ముందుగానే సేల్స్,ఇనక్‌టాక్స్ టిఎస్‌బిసిఎల్ వారికి చెల్లిస్తున్నామని తమకు లిక్కర్‌పై ఎలాంటి టాక్స్ ఉండవన్నారు. టిఎస్‌బిఎస్ఎల్ బిల్లుతోపాటు ఎక్సైజ్‌డిపార్ట్‌మెంట్‌వారే ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ ఇస్తుందన్నారు. దీంతో తాము స్టాక్ తీసుకెళ్ళి దుకాణాల్లో అమ్ముతాం కానీ మాకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఈసమస్య ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ -కమర్షియల్ టాక్స్ అధికారులు చూసుకోవాలని కానీ మమ్ముల్ని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.ఈకార్యక్రమంలో విజయ్‌కుమార్ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, రాజుగౌడ్, సంజయ్, వెంకటేశ్వర్, రామచంద్రారెడ్డి, ప్రభు , సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపీరియల్ గార్డెన్ లో కేంద్ర హోంమంత్రి అమీత్ షా మీటింగ్

బేగంపేట మార్చి 11,ప్రభాతవార్త : నగరంలో ఒకే రోజు రెండు జాతీయ పార్టీలకు చెందిన సభలు జరగనున్నాయి.ఒక సభ లో కేంద్ర హోంమత్రి అమీత్ షా పాల్గొంటుండగా మరో సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారు. దీంతో ఈ సభలు నిర్వహించే ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన బధ్రతా చర్యలు చేపట్టారు.త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపద్యంలో రాజకీయ పార్టీలు వేగం పెంచాయి. ఒకరికి ధీటుగా మరొకరు సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించనున్న సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమీత్‌షా హాజరు అవుతున్నారు.సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న మహిళా సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. దీంతో ఈ ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన బధ్రతా చర్యలు చేపట్టారు.రెండు సభలకు ఆయా పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపధ్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలుంటాయని, ప్రజలు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలంటూ, సూచిస్తున్నారు. నగర పోలీసుల ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంతో పాటు ఆయన ప్రయాణించే మార్గంలో పటిష్టమైన బధ్రతను ఏర్పాటు చేసారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం & తేది: 20/DB/EE/GJRM/CIRCLE-26/GHMC /2023-24 తేది:11.03.2024

పనిపేరు: ప్రహారీ గోడ. అంచనా మొత్తం రూ.లక్షలలో: రూ. 9.60 లక్షలు. ప్రారంభ తేదీ, సమయం: 12.03.2024 మ॥ 3.00గం॥ బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 13.03.2024 మ॥ 3.30గం॥. EE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, GHMC 7995077953 (HD). తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్, GHMC.

DIPR.No.11543-PP/CL/Advt/1/2023-24 తేది:11.03.2024

IN THE COURT OF THE HON'BLE 1st SR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD T.S.
S.O.P. No 30 of 2024

Between:
Smt. Sujata Balijepally and two others .....Petitioners
AND
Asst. Treasury Officer, Sub Treasury Office, Tenali, & three others ..... Respondents

To,
ALL CONCERNED
Please take notice that the petitioners herein have filed the above S.O.P. against the Respondents herein for succession certificate in respect of retirement benefits of their late mother Late P.V.Subba Lakshmi, who died on 14th September 2022 at Hyderabad and the above S.O.P. is posted on 8th April 2024 for your appearance if any, hence you are hereby directed to appear before the Hon'ble Court on 8th April 2024, at 10.30 AM either in person or through Advocate failing which the matter will be decided in you absence as per Law.
Hence this Notice
// BY THE ORDER OF THE HON'BLE COURT //
E.V.Rajagopal,
Advocate,
1-2-593/18, Raghava Towers
Gaganmahal colony,
Hyd'bad TS 500 029
Cell: 9848 452 513

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI-DISTRICT
UPPAL AT L.B.NAGAR
O.S.NO. 156 OF 2024

Between:
1. Syed Saber Hussain s/o Late Syed Mansoor @ Syed Mansoor Hussain, aged about 43 years, Occ: Driver, R/o H.No.2-3-474/41/17A, Akash nagar, Amberpet, Hyderabad and others ...PLAINTIFFS
AND
1. The Regional Transport Authority, Rep by its Regional Transsport Officer, Medchal-Malkajgiri District, AT UPPAL.
2. The Tahsildar, Uppal Revenue Mandal, Medchal-Malkajgiri District.
3. All Concerned ....DEFENDANTS

NOTICE
That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of It is submitted that the Plaintiff Nos.1 & 2 are the sons and Plaintiff Nos.3 & 4 are the married daughters of of Syed Mansoor @ Syed Mansoor Hussain s/o Syed Ahmed Hussain, who died intestate 05-06-2023 at his residence due to ill- health by leaving behind him the Plaintiffs as his legal heirs and surviving successors to succeed his estate apart from the Plaintiffs are the legal heirs of deceased Syed Mansoor @ Syed Mansoor Hussain. If any person or persons is/are having any objections he/she/ they may appear before the Hon'ble PRLJunior Civil Judge-cum Metropolitin Megesrtet court Medchal-Malkajgiri Distrect at L.B.Nagar on **01/04/2024 at 10:30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.
**SCHEDULE OF PROPERTY:** All that piece and parcel of Goods Carrier Ashok Leyland Tanker bearingNo.TS-08-UG-2298, Chassis No. MB1KJCHDXKADK6234 and Engine of No. KDPZ126458 of 2019 Model
(BY ORDER OF THE COURT)
Sd/- (T.NAGA CHANDRAM)
Advocate,
H.No.2-2-90/30/4, Amberpet Hyderabad
COUNSEL FOR THE PLAINTIFFS
PhNo.9346968189

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No.2102 of 2021

Between:
Canara Bank, Pathergatty Branch, Hyderabad ....Plaintiff
And
M/s Blue Cross Farma and others ..Defendants

To
1. M/s Blue Cross Farma, A partnership firm registered under the provisions of the Indian Partnership Act,1932, with office at 16-11-20/22, Saleem Nagar Colony,New Malakpet, Hyderabad- 500036. Rep. by its Partners, Sri A.Venkatesh and Sri A. Ramakanthpani.
2. Sri A. Venkatesh s/o Sri A.D.K. Pani, aged about 61 years, Occ: Business, R/o 16-11-20/22, Saleem Nagar Colony, New Malakpet, Hyderabad-500036. PH NO: 040-24557677.
3.Sri A. Ramakanthpani S/o A.D.K.Pani, aged about 52 years, Occ: Business, R/o 16-11-20/ 22, Saleem Nagar Colony, New Malakpet, Hyderabad-500036. PH NO: 040-24558788.
4.Smt A. Pushpakala w/o A. Venkatesh, aged about 63 years, Occ: Business, R/o 16-11-20/22, Saleem Nagar Colony, New Malakpet, Hyderabad-500036.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of .11,41,700/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 15th March, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.
//By Order of the Court//
Sd/- N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No 2/p, Road No:4, SRL Colony,Kothapet, Hyderdad

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O. A. No. 848 of 2023

Between:
HDFC Bank Ltd., ...... Applicant
And
Mr. Tadem Lingaiah & Ors ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
3. Mr. Bariga Naresh S/o. Rajamallaiah Bariga Aged about 35 years, Occ: Business R/o. H. No. 1-24-278, Near Aditya Hospital, Indira Nagar, Lothkunta, Sec' bad - 500015 (Defendant No.3) ....Defendant/s
Please take the summons in the above O. A. No. 848 of 2023 filed by the applicant for recovery of money of **Rs.34,21,285.10/-** against you. The Hon'ble Tribunal has ordered summons to you by way of paper publications in "VAARTHA" daily news paper and posted matter to 22-04-2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:
I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **22-04-2024** at 10:30 A.M. at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001 in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the application will be heard and determined in your absence.
Given under my Hand and Seal of the Tribunal on this the 5th day of March, 2023.
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons

# మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్‌పై వీగిన అవిశ్వాస తీర్మాణం

## నమ్మించి సమావేశానికి రాకుండా మోసం చేసిన కార్పొరేటర్లపై ఆగ్రహం



అవిశ్వాస తీర్మాణం వీగిపోవడంతో నిరుత్సాహంగా బయటకు వచ్చిన కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్‌పై అసంతృప్త కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం వీగిపోయింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మేయర్‌పై ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్‌లకు చెందిన కార్పొరేటర్లతో పాటు స్వంత బిఆర్ఎస్ పార్టీకే చెందిన పలువురు కార్పొరేటర్లు అవిశ్వాసం పెట్టడం గమనార్హం. మొత్తం 46 మంది కార్పొరేటర్లు ఉన్న ఈ కార్పొరేషన్‌లో ఏకంగా 32 మంది కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మాణం లేఖపై సంతకాలు చేసి గత నెల ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన నేపథ్యంలో సోమవారం కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ కమీషనర్ చంద్రశేఖర్ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఉదయం 11 గంటలకు అవిశ్వాసం సమావేశం కార్పొరేటర్లు ఎవరూ రాలేదు. 11.30 గంటల తర్వాత అధికారులు సమయాన్ని పొడిస్తూ 12.30 గంటల వరకు గడువు ఇచ్చారు. అంతలోపే 29మంది కార్పొరేటర్లు బృందాలుగా కార్పొరేషన్‌కు వచ్చి సమావేశం మందిరంలో కూర్చున్నారు. అయితే మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం తీర్మాణం నెగ్గాలంటే కార్పొరేటర్ల సంఖ్య 32 కావాల్సి ఉండగా 29మంది మాత్రమే రావడంతో మరో ఇద్దరి కోసం కార్పొరేటర్లు ఎదురు చూశారు. సమయం అయిపోతుండడంతో కోరం లేని కారణంగా ఆర్‌డిఓ సూరజ్ కుమార్ మేయర్‌పై అవిశ్వాస తీర్మాణం వీగిపోయినట్లు ప్రకటించారు.

**సమావేశానికి ముందు కార్పొరేషన్ బయట హైడ్రామా...** మేయర్‌పై అవిశ్వాస తీర్మాణం సమావేశానికి కార్పొరేటర్లు వస్తున్న క్రమంలో కార్పొరేషన్ బయట పలు పలు నాటకీయ పరిణామాలు, హై డ్రామా జరిగింది. లగ్జరీ బస్సులో క్యాంపు నుండి నేరుగా కార్పొరేషన్ సమీపం వరకు వచ్చి దిగిన కార్పొరేటర్లు సమావేశానికి వెళ్తుండగా అప్పుడే అనుకోని పరిణామాలు జరిగాయి. ఓ మహిళా కార్పొరేటర్ కుమారుడు తన తల్లిని సమావేశానికి వెళ్లకుండా పిలవడంతో ఆమె డైవర్ట్ అవుతుండగా బిత్తరపోయిన కొందరు కార్పొరేటర్లు ఆమెను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో మరో మహిళా కార్పొరేటర్ ఏకంగా తన మెడలోని బంగారు నల్లపూసల గొలుసును ఆమె చేతిలో పెట్టే ప్రయత్నం చేయగా ఆమె వారించారు. అదే సమయంలో మరో మహిళా కార్పొరేటర్ భర్త సైతం తన అసంతృప్తిని వెళ్లగక్కడం గమనార్హం. దీంతో ఎట్టకేలకు మిగతా కార్పొరేటర్లు, ఓ కీలక నాయకుడు మహిళా కార్పొరేటర్‌ను, ఆమె కుమారుడిని, మరో మహిళా కార్పొరేటర్ భర్తను సముదాయించడంతో వారు సమావేశానికి వెళ్ళారు. చివరకు ఇద్దరు కార్పొరేటర్లు రాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది.

**ప్రలోభాలు పెట్టి నీరుగార్చారు: నీలా రవినాయక్..** మేయర్‌పై అవిశ్వాసానికి తమకు మొత్తం 35 మంది కార్పొరేటర్ల మద్దతు ఉండగా అందులో కొందరిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రలోభాలు పెట్టి సమావేశానికి రాకుండా చేశారని మేయర్ పీఠాన్ని ఆశించిన బిజెపికి చెందిన రాత్లావత్ నీలా రవి నాయక్ తెలిపారు. తీర్మాణం వీగిపోయిన తర్వాత ఆమె నిరుత్సాహంగా బయటకు వచ్చి విలేకరులతో మాట్లాడారు. మేయర్‌పై అవిశ్వాసానికి ముందుకు వచ్చిన అసంతృప్త కార్పొరేటర్లలో కొందరు నమ్మించి మోసం చేశారని ఆమె అన్నారు. కాగా వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి పర్యవేక్షణలో మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్‌పై అవిశ్వాసం సమావేశం ప్రశాంతంగా జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నర్సింగ్‌రావు



నర్సింగ్‌రావుకు నియామక పత్రాన్ని అందిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**హయత్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన దాసరి నర్సింగ్ రావు నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి జారీచేసిన నియామక పత్రాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నర్సింగ్‌రావుకు అందించారు. ఈసందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడడంతో పాటు ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, నాయకులు గంట లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ పసుల రాజేందర్, గంట శ్రీనివాస్‌రెడ్డి, చెవుల చిరంజీవి పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు లోను కావద్దు



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న దండు గణేష్ ముదిరాజ్

**సరూర్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా క్రీడలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి నిలపాలని బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా వెంకటాపూర్ 14వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు మాజీ కౌన్సిలర్ ట్రోఫీలను, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు పోకుండా వారి కోసమే క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్‌రెడ్డి, కుంచేటి సాయిరాం, వరికుప్పల సాయిరాం, సోషల్ మీడియా ఇంఛార్జి సిల్వేరి సాంబశివ, కదారి పెద్దయ్య, మస్కూరి సుధాకర్, మోర కృష్ణ, కుక్కల సదానందం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గనుల ఖనిజ సంరక్షణ వార్షికోత్సవ ముగింపు వేడుకలు



ముగింపు వేడుకల్లో పాల్గొన్న పిఎన్ శర్మ తదితరులు

**తుర్కయంజాల్, మార్చి 11 ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 29వ గనుల పర్యావరణ, ఖనిజా సంరక్షణ వారోత్సవాల ముగింపు వేడుకలు ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ వి.ఎం.ఆర్‌గార్డెన్‌లో ఇండియన్ బ్యూరోఆఫ్ మైన్స్ హైదరాబాద్ రీజియన్, పరాశక్తి సిమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రనికి చీఫ్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ పిఎన్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గనుల క్రమబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు తీసుకున్న చర్యలపై అంచనా వేయడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మైనింగ్ పరిశ్రమలకు చెందిన ఎక్సిక్యూటివ్ లతో కూడిన బృందాలు 104 గనులను సందర్శించాయని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ నిర్వహణ, ఖనిజ సంరక్షణ రంగంలో విశేష కృషి చేసిన ఉద్యోగులకు పర్యావరణ బంధు, మినరల్ కన్జర్వేషన్ బంధు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొడక్షన్ నాల్ కో బి కె దాస్, ఐబిఎమ్ ఈస్ట్ జోన్ మైన్స్ కంట్రోలర్ వై జి కాలే, ఐబిఎమ్ మైన్స్ ప్రాంతీయ కంట్రోలర్ బి ఎల్ గుర్జార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళా దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ సాయిరాంకాలనీ, లక్ష్మీనారాయణ కాలనీలో రెడ్డి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలంతా సంఘటితంగా ఉండాలని, మహిళల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని తెలిపారు. రెడ్డి సమాఖ్య ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సునీత, సువర్ణ, ప్రమోద, రమా, ప్రేమలత, మమత, ఉమారాణి, అనిత, రాణి, జ్యోతి, చంద్రకళ, అరుణ, వినోద, కాలనీ నేతలు లుకాస్, దేవిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్‌రావు, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి



ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, కిషన్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయంకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. టిపిసిసి జనరల్ సెక్రటరీ బొల్లు కిషన్, మలక్‌పేట ఎ బ్లాక్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



హయత్‌నగర్ డివిజన్ భూలక్ష్మినగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు, కాలనీ ప్రధాన కార్యదర్శి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల సర్జరీ చేయించుకున్న పట్లోళ్ల మాధవరెడ్డిని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఆయన నివాసంలో సోమవారం కలిసి పరామర్శిస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, వనస్థలిపురం)

## బీసీ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం.

**కుషాయిగూడ, మార్చి 11 ప్రభాతవార్త :** కాప్రాలోని ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా ఆర్టి స్థలాన్ని బీసీ ఎస్సీ సంక్షేమ భవనానికి కేటాయించాలని టిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ నాయకులు గోగికార్ శివకుమార్ కోరారు. కాప్రాగ్రామంలో 510 సర్వేనెంబర్‌లో 22 గుంటల ప్రభుత్వ భూమిలో ఎస్సీ భవనానికి బీసీ భవనానికి ఈ స్థలం కేటాయించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్‌కు చెందిన గోగికార్ శివకుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

**తుర్కయంజాల్, మార్చి 11 ప్రభాతవార్త:** ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన ఆదేశాలను ధిక్కరిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఎస్‌బిఐ మొండి వైఖరి నిరసిస్తూ సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్‌లోని ఎస్‌బిఐ బ్రాంచ్‌ముందు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేసి మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. తుర్కయాంజాల్‌మున్సిపల్ సిపిఎం కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశించినా ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో ఎస్బిఐ ప్రదర్శిస్తున్న కపటత్వాన్ని, దాపరికాన్ని, పారదర్శకతని పాతరేసే విదానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి సామేల్, డి.జగదీష్, కె.జగన్, ఇ.నర్సింహ, ఆలంపల్లి నరసింహ, ఏ రవికుమార్, ఎంఎ ప్రకాష్‌కారత్, బి శంకర్, ప్రణయ్, మస్కు చరణ్, జె.రుద్రకుమార్, జీ.కుర్మయ్య, సిహెచ్ ఎల్లేష్, వెంకన్న, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల మంజూరు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్‌లో కల్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పక్కన కార్పొరేటర్లు తదితరులు

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా చెక్‌లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో మండల పరిధిలోని సుమారు 134మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ.కోటి 34లక్షల 15544 చెక్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదింటిఆడపడుచులకు కల్యాణలక్ష్మి ద్వారా చేయూత అందిస్తున్నామన్నారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన మహిళలకు ఈ పథకం కింద చేయూత అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, పలువురు బిఆర్ఎస్ నేతలు, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అన్ని చర్యలు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పోరేటర్ శాంతిశేఖర్ తదితరులు

**నాచారం, మార్చి 11 ప్రభాతవార్త:** ఉప్పల్ నియోజక వర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని విదాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం డివిజన్ పరిధిలోని మూడు చోట్ల సుమారు రూ. 1కోటి 14లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. నాచారం ఓల్డ్ విలేజ్‌లో ఇదివరకే జీప్లస్‌వన్ నూతనంగా నిర్మించిన వార్డు కార్యాలయంపై రూ.54లక్షలతో 2 అదనపు ఫ్లోర్ల నిర్మాణానికి, ఇదే ప్రాంతంతో మిగిలిన రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ పనుల నిర్మాణానికి, రాఘవేంద్రనగర్‌లో ఓపన్ డ్రైనేజీ స్థానంలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ పనుల నిర్మాణానికి వారు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు అన్ని విదాలుగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీఏం సతీష్, కాప్రా సర్కిల్ ఇఈ హరిలాల్, డిఈ రూప, ఏఈ లింగారావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ శివశంకర్..

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులని, నిర్ణీత వయస్సును వచ్చిన తర్వాతే లైసెన్సులు పొంది వాహనాలు నడపాలని మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం మల్కాజిగిరి ట్రాఫిక్ పోలిస్‌స్టేషన్ పరిధిలోని మౌలాలి సెయింట్ జుడీస్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీయ వయస్సు రాకపోయిన మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారితో పాటు వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్, వ్యతిరేకదిశలో డ్రైవింగ్, మితిమీరిన డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు స్కూలు బస్సు ఎక్కే సమయంలో, దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, బస్సులో ప్రయాణించే సమయంలో చేతులు, తల కిటికీ అద్దాల బయట పెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింత హరినాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ చంద్రకళ, ఏఎస్సై రమేష్‌కుమార్, కానిస్టేబుళ్ళు రాజేష్, రంజిత్, కిరణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా : ప్రసాద్



ఐక్యతను చాటుతున్న నాయకులు

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** అభివృద్ధిధ్యేయంగాపనిచేస్తానని మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం బ్రాహ్మణ అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ పేర్కొన్నారు. నాగోల్ ఆనంతుల అంజిరెడ్డి గార్డెన్‌లో దుడ్డు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళన శంఖారావంలో మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం బ్రాహ్మణ అభ్యర్థిగా వైష్ణవి ప్రసాద్‌ని నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాలన్నీ ఏకగ్రీవముగా తీర్మానించారు. ఈ సందర్భంగా వైష్ణవి ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా నిలబెడదామనుకున్న బ్రాహ్మణ సంఘ నాయకులకు రుణపడి ఉంటాననీ, నియోజకవర్గాన్ని అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 మంది సభ్యులతో కమిటీ వేసి నియోజకవర్గనీలోని పేదవారికి విద్య, వైద్యం, ఉచితంగా అందేలా సదుపాయాలు కల్పిస్తాననీ హామీనిచ్చారు. బ్రాహ్మణులకు ఇలాంటి ఇబ్బందులు వచ్చినా తాను అండగా నిలుస్తానన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బ్రాహ్మణ ఓట్లు కీలకం అని బ్రాహ్మణులు కంకణ బదులు కావాలన్నారు. బ్రాహ్మణులందరినీ అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంగపతిరావు, దర్శనంశర్మ, తులసి శ్రీనివాస్, జగన్మోహన్‌శర్మ, బసవరాజు శ్రీనివాస్, నందిరాజు లక్ష్మీనారాయణ, వెంట్రాప్రగఢ సుబ్బారావు, వక్కలంక శ్రీనివాసరావు, వారణాసి వంశీ, మంగు రాఘవరావు, శ్రీధర్‌బాబు, యదగిరి రావు, గోపీ క్రిష్ణమాచార్యులు, సీతారామయ్య, మునిపల్లె శ్రీనివాస్, గొల్లపూడి రాజేశ్వరరావు, సోమయాజులు, ఏవిఎన్ మూర్తి, కల్పవల్లి, అనురాధ, భవాని, శ్రీదేవి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** కాలనీలలో ఉన్న సమస్యలను విడుదల వారిగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ శ్రీఇంద్రప్రస్తాకాలనీలో మాతృభూమి ఉత్సవ సమితి, సిటిజన్ డేవేలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో క్రెటిష్ ల్యాండ్ మార్క్ అపార్ట్మెంట్‌లో కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనంద్‌నగర్ నుంచి పతుళ్ళగూడ వైపు వెళ్లే దారి చిన్నగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపడతామని స్థానికులు సహకరించాలని కోరారు. మంచినీటి పైప్‌లైన్స్, నూతన డ్రైన్స్ కోసం వాటర్‌వర్క్స్ ఏండిని కలవడం జరిగిందని తెలిపారు. అదనపు పైప్‌లైన్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంచినీటి సౌకర్యం కోసం నూతన వాటర్ పైప్‌లైన్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. స్ట్రీట్‌లైట్స్, అదనపు డ్రైన్స్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, తూర్పాటి చిరంజీవి, సుర్వీ రాజుగౌడ్, సతీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు

**ఎల్.బి.నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఒకటి, ఇంజనీరింగ్ విభాగానికి మరొక ఫిర్యాదు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎల్బీనగర్ జోనల్ పరిధిలోని కాప్రా, ఉప్పల్, హయాత్‌నగర్ సర్కిల్ పరిధికి సంబంధించి మొత్తం 7 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

## నియోజకవర్గంలో దశలవారిగా అభివృద్ధి పనులు : అహ్మద్ బలాల



గాంధీనగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అస్మాన్‌ఘడ్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాల పాదయాత్ర చేసి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ లక్ష్యమన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారిగా డివిజన్ సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



కార్పొరేటర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

**హయత్‌నగర్, మార్చి 11 ప్రభాతవార్త:** దశలవారిగా సమస్యలను పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గాయత్రినగర్, శివశక్తినగర్, వసంత్‌నగర్ కాలనీల్లో పర్యటించిన ఆయన భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించిన తరువాత సీసీరోడ్లను పూర్తిచేస్తామని తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలను గుర్తించి వాటికి అనువుగా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని వివరించారు. డ్రైనేజీ పనులలో నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించి లోపాలను గుర్తించాలని కాలనీవాసులకు సూచించారు. లెవెల్స్ సరిగా చూసి పనులను పూర్తిచేయాలని పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు ఎల్లయ్య, అశోక్, చంద్రశేఖర్, ఎర్రశ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**ఉప్పల్, మార్చి 11 ప్రభాతవార్త :** భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ క్రికెట్ గ్రౌండ్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ తెలిపారు. భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యంలో కీలక భూమిక పోషించారని, ఇటువంటి మహనీయుడిని స్మరిస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ టోర్నమెంట్‌కు రాష్ట్ర మంత్రులు, జిల్లా యువజన క్రీడాశాఖ, పోలీసు అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు భరత్, కీర్తన్, ప్రదీప్, రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరలనుండి దుబ్బకుంటను కాపాడాలని కలెక్టర్, ఆర్డీఓలకు వినతి



కలెక్టర్, ఆర్డీఓలకు వినతి పత్రం సమర్పిస్తున్న యువకులు

**తుర్కయంజాల్, మార్చి 11 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ గ్రామకంఠం పరిధిలోని దుబ్బకుంట వద్ద ఆనకట్టను చదును చేసి హద్దులు చెరిపి కబ్జాకు పాల్పడుతున్న ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరనుంచి దుబ్బకుంటను కాపాడమని కోరుతూ తుర్కయంజాల్ గ్రామ యువకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్డివోలకు వినతి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వారు మాట్లాడుతూ ఏది ఏమైనా గ్రామస్తుల పిర్యాదు మేరకు వెంటనే చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. వెంటనే తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే బోర్డ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇకనైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.